

## ఉన్నత లక్ష్యంతో చదవాలి

2

ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
శనివారం। 19। జూలై। 2025 పేజీలు 5



# 12 ఏళ్ల తర్వాత మోగిన బడిగంట



భిక్కనూరు జూలై 18 (ప్రజా జ్యోతి)
భిక్కనూరు మండలం మోటార్ పల్లి గ్రామంలో 12 సంవత్సరాల
క్రితం మూతపడిన ప్రభుత్వ పాఠశాల ఎట్టకేలకు శుక్రవారం
తెరుచుకుంది.2013 లో విద్యార్థులు లేక మూతపడిన పాఠశాల
శుక్రవారం మండల విద్యా వనరుల అధికారి రాజ గంగారెడ్డి
ఓపెన్ చేశారు.ఇటీవల గ్రామంలో 28 మంది విద్యార్థులను
గుర్తించి ,పాఠశాలని పున: ప్రారంభించారు.ఈ సందర్భంగా
వారు విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ
కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు
పాల్గొన్నారు.

# సాగు నీటి కోసం... రాస్తారోకో





బోధన్ జూలై 18.(ప్రజాజ్యోతి) నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం సాటాపూర్ గేట్ వద్ద బోధన్ నిజామాబాద్ ప్రధాన రహదారి పై రైతులు రాస్తారోకో నిర్వహించారు.నిజాంసాగర్ ఆయకట్టుకు అనుసంధానమైన డి 46 కెనాల్ ద్వారా వచ్చే సాగు నీటితో ఎడపల్లి, రెంజల్, బోధన్ మండలాల రైతులు పంటలు పండిస్తారు. ఇప్పటికే వర్షాకాలం ప్రారంభమై పంటలు వేసిన రైతులకు మాత్రం తగినంత వర్షపాతం నమోదు కాకపోవడంతో నిరాశే ఎదురైంది.సాగునీరు లేక రైతులు వేసిన పంటలు ఎండుమొఖం పడుతున్నాయి. దీంతో ఆందోళనలో పడ్డ రైతులు రోడ్డెక్కల్సిన దుస్థితి ఏర్పడింది.ప్రభుత్వం జాంసాగర్ ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేసినప్పటికీ అధికారులు డి 46 కెనాల్ ద్వారా పంటపొలాలకు నీటిని వదలడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. డి 46 కెనాల్ ద్వారా సాగు నీటిని అందించి వేసిన పంటలను కాపాడాలని రాస్తారోకో నిర్వహించారు.విషయం తెలుసుకున్న బోధన్ ఇరిగేషన్ డి.ఈ పై అధికారులతో చర్చించి నీటిని విడుదల చేసేలా చర్యలు చేపడతామని హామీ ఇవ్వడంతో రైతులు రాస్తారోకో ను విరమించారు.

# ఉన్నత లక్ష్యంతో చదవాలి

కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి జులై 18 (ప్రజా జ్యోతి)** ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకుని ప్రణాళిక ప్రకారం చదువుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.జిల్లా కేంద్రం లోని బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో సంభాషిస్తూ ప్రతిరోజూ పాఠశాలకు రెగ్యులర్ గా హాజరు కావాలని ఐ ఐ ఐ టి సాధించాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానోపాధ్యాయులు ఎఫ్ ఆర్ ఎస్ , యూనిఫారం, పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, ఎల్ ఐ పీ తప్పనిసరిగా ఆన్లైన్ ఎంట్రీ చేయాలని ఆదేశించారు. ఐ ఎఫ్ పీ ప్యానెల్స్ వినియోగించాలని, విద్యార్థుల పట్ల వ్యక్తిగత శ్రద్ధ పెట్టీ ఉన్నత ఫలితాలు సాధించాలని ఆదేశించారు. వన మహోత్సవం లో భాగంగ మొక్కలు నాటారు. నాటి మొక్కలు పరిరక్షించాలని, పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉంచాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థుల హాజరు పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులహాజరు మెరుగు పరిచేలా ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని విజ్ఞప్తి చేశారు. భవిత సెంటర్ లో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, మున్సిపల్ కమీషనర్ రాజేందర్, విద్యాశాఖ సమన్వయకర్త వేణుగోపాల్, ప్రధానోపాధ్యాయురాలు కరుణ తదితరులు పాల్గొన్నారు.



## బీబీపేటలో ఫార్మర్ రిజిస్ట్రీ

**బీబీపేట మండల్ ప్రజా జ్యోతి జులై 18** బీబీపేట మండల కేంద్రంలో శుక్రవారం రోజున బీబీపేట రైతు వేదికలో ఫార్మర్ రిజిస్ట్రీ మరియు పీఎం కిసాన్ 5% ఫిజికల్ వెరిఫికేషన్ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఏడిఏ అపర్ణ %ూూ% నరేంద్ర ఏ ఈ ఓ లు రాఘవేంద్ర, సంతోష్ ,రైతులు పాల్గొనడం జరిగింది.



## బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి పరామర్శ

**రాజంపేట జూలై 18 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త బూస సింహం, తండ్రి బూస లక్ష్మి నర్సయ్య, అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రత్యేక వైద్య శిబిరం

**రామారెడ్డి జూలై 18 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో గల కస్తూరిబా పాఠశాలలో ప్రత్యేక వైద్య శిభిరం నిర్వహించిన వైధ్యదికారి డా సురేష్ కస్తూరిబా లో హెల్త్ క్యాంప్ నిర్వహించండం జరిగింది జ్వరం, దురద , జలుబు వివిధ సమస్యలు ఉన్న వారికి 30 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి వారికి మందులు ఇవ్వడం జరిగింది. అవసరం ఉన్న వారికి 17 మంది విద్యార్థులకు బ్లడ్ శాంపిల్స్ సేకరించి పరీక్ష నిమిత్తము టి హబ్ కామారెడ్డి కి పంపడం జరిగింది.శానిటేషన్ పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా.సురేష్, సూపర్వైజర్ జానకమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ పవన్, ఏఎన్ఎం గంగమనీ,రజిత, ఆశలు మంజుల,ప్రమీల, కస్తూరిబా ప్రిన్సిపాల్ వనిత, లు పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

ఎన్నికల సన్నాహక ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

**కామారెడ్డి ప్రతినిధి(ప్రజా జ్యోతి) జూలై 18.** రాబోయే స్థానిక ఎన్నికల్లో మెజార్టీ జెడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ స్థానాల్లో విజయం సాధించి పట్టు నిలుపుకోవాలని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అన్నారు. స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశంలో భాగంగా కామారెడ్డి నియోజకవర్గ బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశాన్ని తన స్వగృహంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తగ్గి ప్రజలను మోసం చేసిందన్నారు హడావిడిగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామంటూ మరోసారి దొంగనాటకానికి తెర లేపారని అన్నారు. అసెంబ్లీ తీర్మానం చేసిన తరువాత ఆర్డినెన్స్ చేసిన చెల్లెధని మేధావులు చెబుతున్నా పట్టించుకోకుండా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందన్నారు కామారెడ్డి లో బిసి డిక్లరేషన్ పేరిట కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో మాట్లాడించారాని. హామీనే మర్చిపోయారని విమర్శించారు సర్పంచ్ జెడ్పిటిసి మున్సిపల్ ఎన్నికలు వేరువేరుగా పెట్టిన ఒకేసారి పెట్టిన ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. నాయకులు గ్రామాల వారిగా మండలాల వారిగా కార్యకర్తలను సమయత్వం చేయాలని సూచించారు. ఎన్నికల్లో కళ్యాణ లక్ష్మికి వెళ్ళాలి లక్ష రూపాయల చెక్కుతో పాటు తులం బంగారం పెన్షన్ 4000 రూపాయలకు పెంచి ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి మర్చిపోయారని విమర్శించారు ఇది ప్రజలకు వివరించి సమయత్వం చేయాలన్నారు. ప్రభుత్వం అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు దగ్గర పడుతున్న స్థానిక ఎన్నికల నిర్వహించడం లేదని కోర్టు మొట్టికాయ వేస్తే ఎన్నికలు హడావిడిగా నిర్ణయించడానికి ప్రభుత్వం సమాయత్త అయ్యిందని విమర్శించారు.

## బ్యాంకుల భద్రత కోసం పటిష్ట చర్యలు

బాన్సువాడ డీఎస్పీ బి విఠల్ రెడ్డి

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి18.** బ్యాంకుల భద్రతకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని బాన్సువాడ డీఎస్పీ బి.విఠల్ రెడ్డి ఆదేశించారు. బ్యాంకుల భద్రతపై ప్రజలకు నమ్మకం సన్నగిలేలా చర్యలు ఉండకూడదని చెప్పారు. శుక్రవారం బాన్సువాడ డీఎస్పీ బి విఠల్ రెడ్డి వివిధ బ్యాంకులకు చెందిన అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్యాంకులు, ఏటీఎంల పరిసరాలను అన్ని వైపుల నుండి కవర్ చేసే విధంగా సీసీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ఏర్పాటు చేసిన కెమెరాలు నిరంతరం సక్రమంగా పనిచేసేలా చూసుకోవాలని సూచించారు. చోరీ ప్రయత్నాలను గుర్తించేలా బ్యాంకులు, ఏటీఎంలలో అలారం వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తినప్పుడు తక్షణమే పోలీసులను సంప్రదించేందుకు వీలుగా స్థానిక పోలీసు అధికారుల నెంబర్లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. బ్యాంకులు, ఏటీఎంల వద్ద భద్రతా సిబ్బందిని నియమించుకునేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రజల సొమ్ము, భద్రతకు బ్యాంకుల అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, పోలీసులతో సమన్వయం చేసుకుంటూ నేరాలను అరికట్టడంలో సహకరించాలని కోరారు. ఈ సమావేశం లో పట్టణ సీఐ యం. అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## బీబీపేటలో డ్రై డే ఫ్రైడే

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జులై 18** బిజెపి మండల కేంద్రంలో శుక్రవారం రోజున డ్రై డే ఫ్రైడే సందర్భంగా బీబీపేట గ్రామపంచాయతీ లోని ముదిరాజ్ గల్లులో ఇంటింటా తిరిగి తాగునీటి నిల్వలు వాటి పరిస్థితితులను సమీక్షించడం జరిగింది. అలాగే జ్యోతి రాజ్ పూలే స్కూల్ పిల్లలకు హెల్త్ చెకప్ చేపీయడం జరిగింది మండలంలో మండల స్థాయి అధికారులతోని పంచాయతీ రాజ్ నేషనల్ పంచాయతీ అవార్డ్స్ పైన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ఆన్లైన్ పైన శిక్షణ ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో పూర్ణ చంద్ర ఉదయ్ కుమార్ ఎంపీవో అబ్బా గౌడ్ ఎస్సై ఐసిడిస్ సూపర్వైజర్ హెల్త్ రెవెన్యూ డిపార్ట్మెంట్ వారు హాజరయ్యారు.

## పెండింగ్ బిల్లు వెంటనే చెల్లించాలి

**బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి జూలై 18** ప్రచురణార్థం ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు చెల్లించండి పిఆర్సి అమలు చేయండి టీఎస్ యుటిఎఫ్ డిమాండ్. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ బిబిపేట మండల శాఖ ఆధ్వర్యంలో ఈరోజు బిబి పేట మండలంలో పలు పాఠశాలల సందర్శించి విద్యారంగ ఉపాధ్యాయుల సమస్యలు చర్చించడం జరిగింది. కేజీబీవీ బీబీపేట యాడారం జనగామ తదితర పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయుల సమావేశం సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుల బాబు మాట్లాడుతూ ఉపాధ్యాయుల మెడికల్ రీయంబర్స్మెంట్, జిపిఎఫ్, సరెండర్ బిల్లులు ఈ కుబేర్ లో దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్నాయని వెంటనే క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జులై 2023 నుండి అమలు కావలసిన వేతన సవరణ అమలు చేయాలని పెండింగ్లో ఉన్న డి ఏ లు విడుదల చేయాలని కోరారు. కేజీబీవీ ఉపాధ్యాయుల కు మినిమం బేసిక్ పే అమలు చేయాలని ,హెల్త్ కార్డులు ఇవ్వాలని హాస్టల్కు కేర్ నియమించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీల ప్రక్రియ వెంటనే చేపట్టాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు ,ప్రభుత్వం వెంటనే ఈ సమస్యలు పరిష్కరించలేని పక్షంలో యుటిఎఫ్ మరియు ఇతర ఉపాధ్యాయ సంఘాల ను కలుపుకొని దశలవారీ ఆందోళన పోరాటాలు చేయుటకు సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బద్దం వెంకటరెడ్డి, కోశాధికారి రూప్సింగ్ ,మరియు వివిధ పాఠశాలలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడిగా శ్రీధర్



**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 18.** జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులుగా పీట్ల శ్రీధర్ ని ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు జాతీయ ప్రధాన కార్యదర్శి కుంచాల ఏడుకొండలు.. జాతీయ గౌరవాధ్యక్షులు రూపంలోకనాథం తెలిపారు నూతన జాతీయ అధ్యక్షులుగా ఎన్నికైన పీట్ల శ్రీధర్ మాట్లాడుతూ వడ్డెరలను ఎస్టి జాబితాలో చేర్చడానికి జాతీయ స్థాయిలో పోరాటం చేసి సాధిస్తామన్నారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ ఇచ్చినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని. వడ్డెర్ల స్థానిక సంస్థల ఎన్నికల పోటీ చేసి గెలుపొందాలంటే మనలో ఐకమత్యం ఉండాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వడ్డెర్ల ఉద్యమ చైతన్య యాత్ర నిర్వహిస్తానన్నారు.



## మెరుగైన వైద్య సేవలు అందించాలి

**భిక్కనూరు జూలై 18 (ప్రజా జ్యోతి)** భిక్కనూరు మండల కేంద్రం తో పాటు, బస్వాపూర్ లో గల ఆరోగ్య ఉప కేంద్రాలను శుక్రవారం ఎన్సీడీ జిల్లా కోఆర్డినేటర్ ఊహ శ్రీ సందర్శించారు .రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని చెప్పారు.ఎన్సీడీ స్క్రీనింగ్ కి సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఆమె మాట్లాడుతూ సిబ్బంది సమయపాలన పాటిస్తూ, విధులు నిర్వర్తించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## భారీ వర్షంతో రైతుల్లో హర్షం

**భిక్కనూరు జులై 18 (ప్రజా జ్యోతి)** భిక్కనూరు మండల కేంద్రంలో ఈరోజు సాయంత్రం కురిసిన భారీ వర్షంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు .వర్షాకాలం మొదలై రెండు నెలలు గడిచిన వర్షాల జాడ లేకపోవడంతో రైతులు ఆందోళన చెందారు.ఈ సాయంత్రం కురిసిన భారీ వర్షంతో రైతుల్లో ఆనందం చిగురించింది. వాహనదారుల రాకపోకలు తాత్కాలికంగా స్తంభించిపోయాయి.

## బాధిత కుటుంబానికి పరామర్శించిన ఎమ్మెల్యే

**ఎల్లారెడ్డి జూలై-18(ప్రజా జ్యోతి)** మండలంలోని తిమ్మాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని తిమ్మాపూర్ తండాకు చెందిన యువకులు నేనావత్ రవికుమార్ గత నెల 22న విద్యుత్ షాక్ తో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు శుక్రవారం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. రవికుమార్ కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. అనంతరం విద్యుత్ అధికారులతో ఫోన్ లో మాట్లాడి విద్యుత్ శాఖ ద్వారా ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సాయంను వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, గాంధారి ఏఎంసీ చైర్మన్ బండారి పరమేష్, తిమ్మాపూర్ తండా గ్రామ అధ్యక్షులు ప్రకాష్, తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ రవీందర్, గణేష్, నాగం శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.



# రోడ్డుపై మురుగు నీరు



**నాగిరెడ్డిపేట్,జులై18(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న జాతీయ రహదారి 765-డీ పనుల్లో భాగంగా రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజి నిర్మాణంలో భాగంగా పోచారం ప్రధాన కాలువ వద్దకు పనులు చేసి వదిలేశారు. దీంతో అక్కడ ఉన్న మురుగు కాలువ నీటితో పూర్తిగా నిండి రోడ్డుపై దుకాణాల ముందు నుంచి ప్రవహిస్తుండడంతో రోడ్డుపై పారుతున్న మురుగుతో దుకాణదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.దింతో దుకాణాల యజమానులు స్వయంగా మురుగు కాలువను మట్టితో అడ్డుకట్ట వేసి దుకాణాల ముందు నుంచి ప్రవహించకుండా చర్యలు తీసుకుంటున్నారు.కాగా మండలకేంద్రంలోఉన్నమురుగునీటిని ఈకాలువలో కలిపి దానిని పోచారం ప్రధాన కాలువలోకి మళ్లించారు.ఈ కాల్వలో నీటి మురుగు నీటితో కలుషితం కాగా దుర్వాసనను వెదజల్లుతుందని జాతీయ రహదారి అధికారులు డ్రైనేజి నీటిని పోచారం ప్రధాన కాలువలోకి మళ్లీంచకుండా పైపలైన్లను ఏర్పాటు చేసి మురుగు నీటిని స్థానికంగా ఉన్న వాగులో కలపాలని,గతంలో ఇట్టి విషయంపై అధికారులకు ర్యాదు కూడా చేశామని ఎటువంటి స్పందన లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి కలిసిన మాజీ ఎమ్మెల్యే

నిజామాబాదు ఆర్ సి ప్రజాజ్యోతిన్యూస్ బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ లో ప్రశాంత్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన దాడిని తీవ్రంగా ఖండించిన నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల. ఇలాంటి దాడుల సంస్కృతికి తెరేలేపొద్దు... నిజామాబాద్ లో రాజకీయంగా ప్రశాంతమైన వాతావరణం ఉంది దానిని దాడులతో విబేధాలు సృష్టించవద్దు... ప్రశాంత్ రెడ్డి ఇంటిపై దాడి చేసిన వారిని పోలీసులు అరెస్టు చేసి కటిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సూపర్ బ్రెయిన్ యోగా తో జ్ఞాపకశక్తి

**రాష్ట్రస్థాయి అవార్డు గ్రహీత , జాతీయ ప్రచారకులు అందే జీవన్ రావు.**




**కమ్మర్ పల్లి జులై 18,ప్రజా జ్యోతి** సూపర్ బ్రెయిన్ యోగ (గుంజిల్లు తీయడం) పద్ధతిగా అవలంబిస్తే జ్ఞాపకశక్తి పెంపొందించడంతోపాటు భవిష్యత్తులో ఆల్జీమర్స్ వ్యాధి రాకుండా సైతం రక్షణ కల్పించవచ్చని రాష్ట్రస్థాయి అవార్డు గ్రహీత , సూపర్ బ్రెయిన్ యోగ జాతీయ ప్రచారకులు అందే జీవన్ రావు పేర్కొన్నారు. “సూపర్ బ్రెయిన్ యోగ” అంశం పై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కమ్మర్ పల్లి లో శుక్రవారం కార్యశాల నిర్వహించారు. కమ్మర్ పల్లి మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర అవార్డు గ్రహీత, ఇటీవల గుంజీళ్ళ మాస్టారుగా ప్రసిద్ధి గాంచిన అందె జీవన్ రావు “సూపర్ బ్రెయిన్ యోగ” అంశంపై కార్యశాల నిర్వహించారు.

మన దేశంలో పాఠశాలలలో విద్యార్థులచే గుంజీలు తీయించడాన్ని శిక్షగా పరిగణించడం వలన ఈ పద్ధతి కనుమరుగవుతున్న తరుణంలో గుంజీలు తీయడం అనేది పాశ్చాత్య దేశాలలో “సూపర్ బ్రెయిన్ యోగ” అనే ఆధునిక పేరుతో ప్రాచుర్యంలోకి వచ్చిందని అందె జీవన్ రావు తెలిపారు. సూపర్ బ్రెయిన్ యోగ అనేది గుంజీలలో మెరుగైన విధానమని, క్రమ పద్ధతిలో సూపర్ బ్రెయిన్ యోగా చేయడం ద్వారా మెదడు చురుకుదనం పెరిగి జ్ఞాపకశక్తి మెరుగుపదుతుందని తాజా పరిశోధనలు తెలియజేస్తున్నాయని అన్నారు, ఆ పరిశోధనా వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించినారు.

క్రమ పద్ధతిలో సూపర్ బ్రెయిన్ యోగా చేయడం వలన విద్యార్థులలో జ్ఞానము, ఏకాగ్రత, గుర్తుంచుకోవడం, అభ్యసనం, సమస్యా పరిష్కారం, మెరుగైన శ్రద్ధ, సృజనాత్మక, ఆసక్తి, మానసిక శక్తి, మానసిక సమతుల్యత, రోగ నిరోధక శక్తి మొదలైనవి పెంపొంది ఆందోళన నుండి ఉపశమనం కలుగుతుందని తెలిపినారు. సూపర్ బ్రెయిన్ యోగాను మార్కుల యోగా గా అభివర్ణించినారు.

## ఫ్రైడే డ్రైడే అందరూ పాటించాలి

**కమ్మర్ పల్లి జులై 18,ప్రజా జ్యోతి.** కమ్మర్పల్లి మండలం అన్ని గ్రామాల్లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా ఈరోజు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. నాగపూర్ గ్రామంలో నిర్వహించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో ఎంపీడీవో రాజా శ్రీని వాసు పాల్గొని ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమాలు, ఇందిరమ్మ ఇండ్ల ప్రగతి పనితీరును పరిశీలించారు. ప్రతి శుక్రవారం గ్రామస్థాయి సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి ఇళ్లలో ఉన్న నిల్వ నీటిని పారబోయించి ఫ్రైడే డ్రైడే పాటించే విధంగా అవగాహన కల్పించాలని కోరారు అదేవిధంగా గ్రామంలో పారిశుధ్య పనుల్లో భాగంగా ఇంటింటికి వెళ్లి బ్లీచింగ్ పౌడర్ చల్లడం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించి లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేసుకునేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు కార్యక్రమంలో సంధ్య పంచాయతీ కార్యదర్శి ఏఎన్ఎం,ఆశాలు అన్ని గ్రామాల లో పంచాయతీ సిబ్బంది ఆరోగ్య సిబ్బంద ఐసిడిఎస్ సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో దారుణం

**చనిపోయిన ముసలామెను మూలకు పడేసింద్రు**
**ఆస్పత్రి సిబ్బంది పనితీరుపై ప్రజల ఆగ్రహం..**



**బోధన్ జూలై 18.(ప్రజాజ్యోతి)** నిజామాబాద్ జిల్లా బోధన్ ప్రభుత్వ ఆసుపత్రిలో మానవత్వం మంటగలసింది.ఎన్నో ఏళ్లుగా బోధన్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో బిక్షం అడుక్కొని ఉంటూ ఆస్పత్రి పరిసరాలలో తిరుగుతు ఉండే ఓ వృద్ధురాలు నిన్న సాయంత్రం ఐదు గంటల వ్యవధిలో చనిపోగా ఆసుపత్రి వెనుక భాగంలో గల భోజనం పెట్టె గది పరిసరాలలో మృతదేహాన్ని అలానే ఉంచారు. సిబ్బంది గాని అధికారులు గానీ కనీస మానవత్వం లేకుండా వ్యవరించడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వెంటనే అధికారులు స్పందించి వృద్ధురాలి మృతదేహానికి పోస్టుమార్టం చేసి తగు కార్యక్రమాలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

## నిందితునికి 8 నెలల జైలు శిక్ష

**రూ.500 జరిమానా విధింపు**

ఎల్లారెడ్డి జూలై -18(ప్రజా జ్యోతి) ద్విచక్రవాహనం దొంగతానికి పాల్పడిన వ్యక్తికి ఎనిమిది నెలల జైలు శిక్షతో పాటు రూ. 500 జరిమానా విధించడం జరిగిందని ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ అన్నారు. వివరాల్లోకి వెళితే

గత సంవత్సరం జనవరిలో మొక్కల బాబు లింగంపేట్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన మొక్కల బాబు తమ బంధువుల ఆరోగ్యం బాగాలేదని ఎల్లారెడ్డిలోని నాగేశ్వరరావు హాస్పిటల్కు వచ్చారు. హాస్పిటల్ దగ్గర తన ద్విచక్రవాహనం హీరో గ్లామర్ ను పార్కింగ్ చేసి, హాస్పిటల్లో ఉన్న బంధువులను పరామర్శించి తిరిగి వచ్చేసరికి, బైకు కనిపించలేదన్నారు.చుట్టుపక్ ల ఎంత వెతికినా బైకు దొరకకపోవడంతో, తేదీ 07.01.2024న ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లో బాధితుడు పిర్యాదు చేయగా ఎల్లారెడ్డి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా కాలనీవాసులను విచారించిన ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో చుట్టుపక్కల ఉన్న అన్ని సీసీ కేమరాలను పరిశీలించగ వచ్చిన ఆధారాల ద్వారా, పాత నేరస్తుల కదలికల గమనించి చావన్ సుభాష్ అనే వ్యక్తిని నేరస్థునిగా గుర్తించి అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఇట్టి విషయములో నేరస్తుడిపై కోర్టు యందు అభియోగ పత్రం వేయడం జరిగింది. కేసులో సాక్షులను విచారించి, సాక్షాదారాలను పరిశీలించి కేసు రుజువు కావడం జరిగినదని ఎల్లారెడ్డి జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ యం. సుష్మ నిందితునికి ఎనిమిది నెలల జైలు శిక్ష రూ. 500 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది పేర్కొన్నారు. పోలీస్ తరఫున వాదన వినిపించిన పిపి రామకృష్ణ, ఈ కేసును సరియగు పద్ధతిలో విచారణ చేసిన ఎల్లారెడ్డి ఎస్ హెచ్ ఓ బి.మహేష్ ని, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్సై రామేశ్వర్ రెడ్డి, సీడిఓ వెంకటరమణలను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించారు.



# అర్ధరాత్రి దొంగల హల్‌చల్

**భయాందోళనలో ప్రజలు**

బోధన్ జూలై 18.(ప్రజాజ్యోతి) నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలం యంచ గ్రామంలో గురువారం అర్ధరాత్రి దొంగలు హల్ చల్ చేశారు.భూమన్న అనే వ్యక్తి యొక్క ద్విచక్ర వాహనాన్ని చోరీ చేశారు.అనంతరం పక్కనే ఉన్న రాములు అనే వ్యక్తి ఇంటి తాళం పగులగొట్టి చరవాణి, చార్జర్ దొంగిలించి నర్సయ్య అనే వ్యక్తి ఇంటి తాళం పగులగొట్టి రెండున్నర తులాల బంగారు ఆభరణాలు, రూ. 50వేల నగదు ఎత్తుకెళ్లారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.చోరీలకు పాల్పడిన సమయంలో దుండగులు చుట్టుపక్కల ఉన్న పలువురి ఇళ్లకు బయట నుంచి గడియ పెట్టారని తెలిపారు. దొంగల అలికిడి గమనించిన స్థానికులు వారిని వెంబడించి పట్టుకునే ప్రయత్నం చేయాగ వారు ద్విచక్రవాహనంపై పారిపోయినట్లు తెలిపారు.స్థానిక సీసీపుటేజీలో చోరీకి పాల్పడిన ఇద్దరు దుండగుల కదలికలు నిక్షిప్తమయ్యాయని అన్నారు.విషయం తెలుసుకున్న నిజామాబాద్ ఏసీపీ రాజావెంకట్రెడ్డి, క్లూస్ టీం అధికారులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.బాధితుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు





# ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు ప్రోత్సాహం

**ఐకెపి డీపీఎమ్ లు రాచయ్య, రాజేశ్వర్, శ్రీనిధి ఆర్ ఎం రామదాసు**

**కమ్మర్ పల్లి జులై 18.ప్రజా జ్యోతి.**రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల ఆధ్వర్యంలో నెలకొల్పే సూక్ష్మ ఆహార శుద్ధి యూనిట్ లకు సబ్సిడీ రుణాలతో ప్రోత్సాహం అందిస్తోందని ఐకెపి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ లు రాచయ్య, రాజేశ్వర్ శ్రీనిధి రీజనల్ మేనేజర్ రామదాసు లు పేర్కొన్నారు. శుక్రవారం కమ్మర్పల్లి మండల కేంద్రంతో పాటు ఉప్పులూరు హసకొత్తూరులో పలు యూనిట్లను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా కమ్మర్పల్లిలో ఏర్పాటు చేసిన మక్కాఅటుకులు, మరమరాలు, అటుకుల ప్రాసెసింగ్ యూనిట్, పౌల్ట్రీ యూనిట్, బేకరీలను సందర్శించారు. సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రింద మహిళా సంఘాలకు స్త్రీ నిధి మరియు సెర్ప్ సంస్థల ఆధ్వర్యంలో 35% సబ్సిడీతో రూపాయలు 10 లక్షల వరకు రుణాలను అందజేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం కింద తాజాగా ప్రారంభిస్తుందని వెల్లడించారు. ఇందులో భాగంగా కమ్మర్ పల్లి మండల కేంద్రంలో రెండు యూనిట్లు, హసాకొత్తూరు మరియు ఉప్పులూరు లో ఒక్కో యూనిట్ లను తొలిదశగా ప్రతిపాదించడం జరుగుతుందని వీటి గ్రౌండ్ పూర్తికాగానే ఔత్సాహికులైన మిగతా సభ్యులకు సైతం సబ్సిడీ రుణాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వారు వెల్లడించారు. సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమ క్రింద రుణం కావలసినవారు వారి మహిళా సంఘం సక్రమంగా రుణాలు చెల్లించాలని, యూనిట్ ఏర్పాటుకు ముందుకు రావాలని , ఉన్న యూనిట్ల విస్తరణకు సైతం ఈ రుణాలు అందజేస్తామని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఐకెపి ఎపిఎం కుంట గంగాధర్, జిల్లా ఫామ్ విభాగం ఏపిఎం రవి, సీసీలు రవికుమార్ అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.



# బోనాలు పండగ సంబరాలు

బాల్కొండ జులై 18 ప్రజాజ్యోతి (రూరల్): బాల్కొండ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు బోనాలు సంబరాలు జరుపుకున్నారు. పాఠశాల నుండి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు బృందంతో ర్యాలీగా బయలుదేరి బాల్కొండ పరిసర ప్రాంతాల్లో పాటలు నృత్యాలు, కోలాట నృత్యాలతో సందడి చేశారు. పాఠశాల విద్యార్థులు అమ్మవారి వేషధారణ మరియు పోతరాజుల వేషధారణతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ప్రసాద్ మాట్లాడుతూ ఆదర్శ పాఠశాల విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర భాష, వేషధారణ, కళలు ,సంస్కృతి- సాంప్రదాయాలు, ఆచారాలు విద్యార్థులకు పరిచయం చేసే ఉద్దేశంతో ఈ బోనాలు పండగను జరుపుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మహిళా ఉపాధ్యాయులు బోనాలు ఎత్తడం విశేషం. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ గణేష్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి : ఏసిపి

బాల్కొండ జులై 18 ప్రజాజ్యోతి (రూరల్): పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఆర్మూర్ ఎసిపి వెంకటేశ్వర రెడ్డి కోరారు. బాల్కొండ మండలం కిసాన్ నగర్ లో లయన్స్ భవనం వద్ద లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఏసీపి పాల్గొని మొక్కలు నాటారు. లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ జ్ఞాన సాగర్ రెడ్డి, జోనల్ చైర్మన్ చాకు లింగం, బాల్కొండ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు దినేష్ పటేల్, కోశాధికారి వంశీ రెడ్డి, సీనియర్ సభ్యులు పెండెం జీవన్, డాక్టర్ కనకయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.






# దోమల నివారణకు గడ్డి మందు పిచికారీ

**కమ్మర్ పల్లి జులై 18, ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండల కేంద్రంలో శుక్ర వారం రోజున గ్రామ కార్యదర్శి ఆదేశాలు మేరకు దోమల నివారణకు గడ్డి మందు ను పిచికారి చేస్తున్నట్లు సచివాలయం సిబ్బంది రామాంజ్జి. కుమారు తెలిపారు. గ్రామం లోని ప్రధాన కూడలి తో పాటు, దోమలు వుండే ప్రదేశాల లో చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల తనిఖీ



**నిజామాబాద్, అర్బన్ ప్రజాజ్యోతి జులై 18:** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర, బాలికల పాలిటెక్నిక్ కళాశాలలను శుక్రవారం బోధన్ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డిలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ప్రిన్సిపాల్స్, అధ్యాపకులతో సమావేశమై, ఒక్కో విభాగం వారీగా నమోదైన ఫలితాలను, అధ్యాపకుల ఖాళీలు, అవసరమైన మౌలిక సదుపాయాలు తదితర అంశాలను సమీక్షించారు. అనంతరం తరగతి గదులు, వర్క్ షాప్ లను సందర్శించి, పనితీరును పరిశీలించారు. విద్యార్థిని, విద్యార్థులతో భేటీ అయ్యి, వారికి అందిస్తున్న శిక్షణ తీరుతెన్నుల గురించి అడిగి తెలుసుకున్నారు. మెకానికల్, సివిల్స్ తదితర వర్క్ షాప్ లలో యంత్ర పరికరాల పనితీరు గురించి వాకబు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు దోహదపడేలా విద్యార్థులకు నాణ్యతతో కూడిన శిక్షణ అందించాలని హితవు పలికారు.

సాంకేతిక విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా వివిధ డిప్లొమా కోర్సులలో సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తే, విద్యార్థిని, విద్యార్థులు చక్కటి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. పూర్తి స్థాయిలో శిక్షణ పొంది, సాంకేతిక నైపుణ్యాన్ని ఏర్పర్చుకుంటే, యువత స్వయం ఉపాధి పొందేందుకు కూడా అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులకు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేలా బోధనా సిబ్బంది అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని అన్నారు. పాలిటెక్నిక్ కాలేజీలకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూరుస్తూ, అవసరమైన బోధనా సిబ్బందిని నియమించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏవైనా లోటుపాట్లు ఉంటే, వాటిని సవరించుకుని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల నిర్వహణను మరింతగా మెరుగుపర్చాలని సూచించారు.

కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో కేవలం ఉత్తీర్ణత సాధిస్తే ఎలాంటి ప్రయోజనం ఉండదని, ప్రతిభను కొలమానంగా గుర్తిస్తూ ఆయా సంస్థలు ఉపాధి కల్పిస్తున్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం నిర్వహించే పోటీ పరీక్షలలో సైతం నెగ్గుకురావాలంటే అత్యుత్తమ ప్రతిభను చాటాల్సిన ఆవశ్యకత నెలకొని ఉందన్నారు. డిప్లొమా కోర్సు పూర్తి చేసిన వెంటనే ఆయా సంస్థలలో ఉద్యోగ అవకాశాలు లభించేలా విద్యార్థిని, విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వాలని సూచించారు. డిప్లొమా అనంతరం పై చదువులు చదివే వారికి మంచి ప్లేస్ మెంట్ లతో కూడిన ప్రముఖ ఇంజినీరింగ్ కాలేజీలలో ప్రవేశాలు దక్కేలా విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించాలని హితవు పలికారు. ఇకనుండి తాను క్రమం తప్పకుండా ప్రతి మూడు మాసాలకు ఒకసారి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల నిర్వహణ, ఫలితాల సాధనపై సమీక్ష జరుపుతానని కలెక్టర్ స్పష్టం చేశారు. వీరి వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ రమేశ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపాల్స్, బోధనా సిబ్బంది ఉన్నారు

# డ్రంకెన్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలుశిక్ష

**బోధన్ జూలై 18.(ప్రజాజ్యోతి)** బోధన్ పట్టణంలో మద్యం తాగి వాహనం నడిపిస్తు పట్టుబడ్డ ఒక వ్యక్తికి జైలు శిక్ష విధించారు.వివరాల్లోకి వెళితే కోటగిరి మండలం సులేమాన్ నగర్ గ్రామానికి చెందిన పి పవన్ గౌడ్ మద్యం తాగి వాహనం నడిపిస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డాడు.దీంతో పోలీసులు అతనిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా ఒకరోజు జైలు శిక్ష విధించినట్లు బోధన్ ఎస్సై తెలిపారు.





## విద్యార్థులకు లడ్డూ ప్రసాదం పంపిణీ

**బాల్కొండ ఆర్ సి జూలై18 ప్రజా జ్యోతి** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలోఆధ్యాత్మిక రంగంలో నాలుగు దశాబ్దాల చరిత్ర కలిగిన వేల్పూర్ కు చెందిన శ్రీ గోవిందసాయి దివ్య యోగాశ్రమము, శ్రీ షిరిడీ సాయిబాబా దేవాలయము ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారము ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఛాంబర్ లో ఉపన్యాసకులకు, తరగతి గదుల్లో విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేకంగా తయారు చేసిన లడ్డూ ప్రసాదాన్ని పంపిణీ చేశారు. భారతదేశ ఔన్నత్యానికై సీనియర్ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులను శ్రీ రాఘవేంద్ర స్వామీజీ పలు ప్రశ్నలు అడిగిన. వెనువెంటనే స్పందించి చెప్పిన కుర్మ రమ్య, మల్యాల మీన, బచ్చేవార్ శరణ్య, మలావత్ శ్రీనిఖ, మహమ్మద్ నౌసిన్ లు సరియైన సమాధానాలు ఇచ్చారు. ఒక్కొక్క విద్యార్థికి ప్రోత్సాహకరంగా వంద రూపాయల చొప్పున ఐదుగురికి 500 రూపాయల నగదును కళాశాల ప్రిన్సిపల్, లెక్చరర్లు, అభివృద్ధి కమిటీ సభ్యుల సమక్షంలో శ్రీ రాఘవేంద్ర స్వామీజీ విద్యార్థులకు అందజేశారు. అనంతరం ఆశ్రమాలయ వ్యవస్థాపకులు, కుండలినీ జ్ఞానయోగి, అవధూత బ్రహ్మ, స్వర్శజ్ఞాని శ్రీ గోవిందగిరి స్వామి శిష్యరత్నం, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, ఆధ్యాత్మిక వక్త, బెంగళూరుకు చెందిన శ్రీ రాఘవేంద్ర స్వామీజీ మాట్లాడుతూ... భక్తులు లడ్డూను అదృష్టానికి, సంతోషానికి చిహ్నంగా భావిస్తారు. దీనితో బలమైన భావోద్వేగ బాంధవ్యాలు ఏర్పడతాయి. కానీ వేల్పూర్ అవధూత గోవింద సాయి లడ్డూ ప్రసాదం పంపిణీ ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, సనాతన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు, మరిచిపోకుండా పెంపొందించ

బడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ క్రియాశీల కార్యవర్గ సభ్యులు ఇరుపాజి దామోదర్ గౌడ్, కోశాధికారి కూశన్న నర్సయ్య, కొండ అశోక్ గౌడ్, మెండే మహేందర్, సాయి సేవకుడు పిట్టల సందీప్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, ప్రిన్సిపల్ చెరుకుపల్లి జయపాల్ రెడ్డి, లెక్చరర్లు డాక్టర్ మండలోజు నరసింహస్వామి, పి. శ్రీనివాస్ గౌడ్, ఎస్. శ్రీనివాస్, బి. శోభారాణి కళాశాల సిబ్బంది, కార్యక్రమం అనుసంధానకర్త కంకణాల రాజేశ్వర్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

**బోధన్ జూలై 18.(ప్రజాజ్యోతి)** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు తెలంగాణ ప్రభుత్వం కల్దుర్కి మంజీరా నది నుండి ఇసుక పరిమిషన్ ఇస్తుంది.కానీ కొందరు అదే అదునుగా భావించి ఇసుక అక్రమ రవాణాకు తెరలేపి ఇందిరమ్మ ఇల్లు పేరుపై బ్లాక్ లో ప్రైవేట్ ఇళ్ల నిర్మాణానికి ఇసుక తరలిస్తున్నారు.ఈ విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు ఇందిరమ్మ ఇండ్ల పేరుపై ప్రైవేట్ ఇండ్ల నిర్మాణానికి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను బోధన్ తహశీల్దార్ కార్యాలయానికి తరలించారు.



## కామ్రేడ్ రాయల చంద్రశేఖర్‌కు నివాళి

**బోధన్ జూలై 18.(ప్రజాజ్యోతి).** అఖిల భారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ప్రథమ వర్ధంతిని ఎడపల్లి మండలం పోచారం గ్రామంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు గుమ్మల గంగాధర్ మాట్లాడుతూ పార్టీ ఆదేశాల ప్రకారంగా ఎక్కడికి వెళ్లి పనిచేయాలన్న పిలుపుని అందుకుని పనిచేసిన క్రమశిక్షణ కలిగిన ఆదర్శమూర్తి రాయల చంద్రశేఖర్ అని గుర్తు చేశారు. 20 ఏళ్లుగా రహస్య జీవితం గడిపి గిరిజనులు, ఆదివాసులతో కలిసి మెలిసి విప్లవ ఉద్యమంలో తన చివరి శ్వాస వరకు పోరాటలు నిర్వహించి కమ్యూనిస్టు యోధుడు అని కొనియాడారు. విప్లవ నాయకుడు చంద్రశేఖర్ ను స్మరించుకోవడం అంటే బలమైన విప్లవ ఉద్యమాలను నిర్మించటమే అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం బోధన్ డివిజన్ నాయకులు కాశ రవి, శ్రీపతి,మల్లేష్, గ్రామ సంఘ సభ్యులు సాకలి గంగారం, ఆనంద్, సంతోష్, రాజ్ కుమార్, అబ్రహం, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.



## నాలుగు కోట్లు మంజూరు అభినందనీయం

**బాల్కొండ ఆర్ సి జూలై 18 ప్రజా జ్యోతి** నిజామాబాద్ జిల్లా

ఈరోజు భీంగల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొదిరే స్వామి మాట్లాడుతూ దక్షిణ బద్రీనాథ్ గా పిలువబడే శ్రీ లింబచల లక్ష్మీనరసింహ స్వామి లింబాద్రిగుట్టకు మెన్న టూరిజం శాఖ నుండి టూరిజం హోటల్ (హరిత హోటల్) ను 4 కోట్లు పర్యటక శాఖ నుండి పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సాంక్షన్ చేయించడం అభినందనీయం ఈ సాంక్షన్ కు కృషి చేసిన బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ టి జి ఎం డి సి కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్ కి,సహకార యూనియన్ కార్పొరేషన్ చైర్మన్ నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానల మోహన్ రెడ్డి కి.సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి కి భీంగల్ మండల కాంగ్రెస్ పార్టీ తరఫునుంచి మరియు ఈ ప్రాంత ప్రజల తరఫునుంచి ప్రత్యేక ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెజె నరసయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట రమేష్,జిల్లా కార్యదర్శి బొజ గౌడ్,మాజీ ఎంపీపీ కన్నె సురేందర్,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు నాగేంద్రబాబు,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బద్దం అవినాష్, సుంకరి సురేష్,రాజేష్,మహేష్,శ్రీను,చిన్న రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## యాదవ సంఘ కమ్యూనిటీ భవనంకు నిధులు మంజూరు చేయాలని వినతి

ఇందల్వాయిమండల ప్రజా జ్యోతి న్యూస్ ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామస్తులు ఈరోజురూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి హైదరాబాద్లోని తన నివాసంలో కలిసిన ఇందల్వాయి యాదవ సంఘ సభ్యులు యాదవ సంఘ కమ్యూనిటీ భవనం కొరకు నిధులు మంజూరు చేయవలసిందిగా కోరడమైనది దానికి గౌరవ ఎమ్మెల్యే భూపతి రెడ్డి గారు సానుకూలంగా స్పందించరు తప్పకుండా నిధులు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఎమ్మెల్యే గారిని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ ఇందల్వాయి మండల అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్,ఇందల్వాయి యాదవ సంగ అధ్యక్షులు గొల్ల లింగం,యాదవ సంఘ మండల సెక్రెటరీ బొట్టు శీను, గొల్ల రాంబాబు, జక్కుల లింబాద్రి, భోగం ప్రశాంత్, కాంట్రాక్టర్ మోతిలాల్, లోకని గంగారాం ఉన్నారు

## బిజెపిలోకి చేరికలు



**ధర్పల్లి,18 జూలై (ప్రజా జ్యోతి)** మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన యువకులు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కులచారి దినేష్ సమక్షంలో బిజెపిలో చేరారు. మండల యువతకు బిజెపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దినేష్ కులచారి మాట్లాడుతూ ముందుగా బిజెపి కండువా కప్పుకొని పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్క కార్యకర్తకు శుభాకాంక్షలు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులే తప్ప, తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన ఏ ఒక్క పథకం కూడా ప్రజలకు పూర్తిగా అందడం లేదని ఆయన ఆరోపించారు. ఎంపీ అరవింద్ పసుపు బోర్డు తీసుకురావడం వల్ల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. బిజెపి అంటేనే పేదల పక్షపాతి అని ఆయన స్పష్టం చేశారు.ప్రతి ఒక్కరూ పార్టీ కోసం కష్టపడి స్థానిక ఎలక్షన్లో ప్రతి చోట బీజేపీ నాయకులను గెలిపించుకోవాలని సూచించారు.



## అంబరాన్నంటిన బోనాల జాతర సంబరం

**నిజామాబాద్ అర్బన్ ప్రజా జ్యోతి జూలై 18.** నిజామాబాద్ నగరంలోని రేడియో స్టేషన్ సమీపంలో గల న్యాల్కల్ రోడ్డులోని లండన్ కిడ్స్ పాఠశాలలో బోనాల జాతర అత్యంత వైభవంగా జరిగింది ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మౌనిక మెహర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడే విధంగా విద్యార్థులచే ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా బోనాలను వాటి విశిష్టతను తెలిపే విధంగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది చిన్నారులు బోనాలతో, పోతరాజుల విన్యాసాలతో కార్యక్రమం అలరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మౌనిక మెహర్, అన్నపూర్ణ, రమ్య, సుజాత విద్యార్థులు పాల్గొన్నారు.